ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.06.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు నుండి రెండు రోజుల పాటు న్యూఢిల్లీలో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం జరుగుతుంది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్ ను సందర్శించారు.

3. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

4. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుండి మంగోలియా, దక్షిణ కొరియా దేశాలలో పర్యటిస్తారు.

5. ఫిఫా ప్రపంచ కప్ 2026 లో ఈరోజు వాంకోవర్‌లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 3-1 తేడాతో ఈజిప్ట్ విజయం సాధించింది.

---------------------------

## BRICS - NSA MEETING

ఈరోజు నుండి రెండు రోజుల పాటు న్యూఢిల్లీలో బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం జరుగుతుంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈ కూటమిలోని 11 సభ్య దేశాల భద్రతా అధిపతులు ఈ సమావేశంలో పాల్గొంటారు. భారత్, బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, UAE ఈ కూటమిలో ఉన్నాయి. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సాంప్రదాయేతర భద్రతా సవాళ్లు' అనే ఇతివృత్తంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. సైబర్

భద్రత, డిజిటల్ లోపాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత ముప్పులను కూడా సదస్సులో పరిశీలిస్తారు. ఉగ్రవాద నిరోధకం, సమాచార-కమ్యూనికేషన్ సాంకేతికతల వినియోగంలో భద్రతపై ఇటీవల జరిగిన బ్రిక్స్ సంయుక్త కార్యాచరమ బృందాల ఫలితాలను జాతీయ భద్రతా సలహాదారులు, ప్రతినిధి బృందాల అధిపతులు సమీక్షిస్తారు. భారత్ అధ్యక్షతన నాల్గవ సారి ఈ బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. ఇంతకుముందు 2012, 2016, 2021 లలో భారత్ ఈ కూటమికి నాయకత్వం వహించింది.

**NSD**

---------------------------

**PREZ - KUNO NATIONAL PARK**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్ ను సందర్శించారు. దేశంలో చిరుతలు అంతరించిపోయిన తర్వాత, వాటిని తిరిగి అడవుల్లోకి ప్రవేశపెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రాజెక్ట్ చీతా' పురోగతిని రాష్ట్రపతి సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిగతులపై అధికారులు రాష్ట్రపతికి వివరించారు. అనుకూలమైన నివాస స్థలం, తగినంత వేటాడే జంతువుల సంఖ్య, మానవ జోక్యం చాలా తక్కువగా ఉండటం వల్ల దేశంలోనే మొదటి చిరుతల పునరుద్ధరణ ప్రాంతంగా కూనో నేషనల్ పార్క్ ను ప్రాజెక్ట్ చీతా కింద అభివృద్ధి చేశారు.

**NSD**

---------------------------

**NTA UGC NET EXAM**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈరోజు నుండి యుజిసి నెట్ 2026 పరీక్షలను ప్రారంభిస్తుంది. ఈ జాతీయ స్థాయి అర్హత పరీక్ష - కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో ఈ నెల 30వ తేదీ వరకు, ప్రతిరోజూ రెండు షిఫ్టులలో నిర్వహిస్తుంది. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్

ప్రొఫెసర్ ఉద్యోగాలకు అర్హత సాధించాలనుకునే, PhD కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థుల కోసం ఈ UGC NET పరీక్ష నిర్వహిస్తారు.

**NSD**

---------------------------

**రేవంత్ రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపటిక్రితం న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్-2లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది, ఈ మధ్య గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు రక్షణ శాఖ నుంచి అనుమతి లభించడంతో ముఖ్యమంత్రి రక్షణ మంత్రిని కలవడం ప్రాముఖ్యతను సంతరించుకుంది.

డెస్క్

---------------------------

**JAISHANKAR-KOREA VISIT**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుండి మంగోలియా, దక్షిణ కొరియా దేశాలలో పర్యటిస్తారు. మంగోలియా పర్యటనలో ఆయన అక్కడి నాయకత్వాన్ని కలుస్తారని, అలాగే ఆ దేశ విదేశాంగ మంత్రి బి. బాట్‌సెట్‌సెగ్‌తో చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

అనంతరం జైశంకర్ 24, 25 తేదీలలో దక్షిణ కొరియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో ఆ దేశ విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో చర్చలు జరుపుతారు. అలాగే గురువారం జెజులో జరగనున్న శాంతి సదస్సులో కీలక ప్రసంగం చేస్తారు.

**NSD**

---------------------------

**JD Vance**

ఇరాన్ అణు కార్యక్రమం, ప్రాంతీయ భద్రతా సమస్యలపై చర్చించడానికి స్విట్జర్లాండ్‌లో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాలు సమావేశమైన తరుణంలో, ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు పురోగతి సాధిస్తున్నాయని అమెరికా వైస్ ప్రెసిడెంట్ జె.డి. వాన్స్ తెలిపారు.

సమావేశానికి ముందు విలేకరులతో మాట్లాడిన వాన్స్, ఈ చర్చలు ఇప్పటికే ప్రోత్సాహకరమైన ఫలితాలను ఇచ్చాయని అన్నారు. ఈ చర్చలు ప్రధానంగా ఇరాన్ అణు కార్యక్రమంపైనే కేంద్రీకృతమైనప్పటికీ, ఇజ్రాయెల్ - లెబనాన్ మధ్య కాల్పుల విరమణను కొనసాగించే ప్రయత్నాలతో సహా ప్రాంతీయ భద్రతా సమస్యలు కూడా ఇందులో ప్రముఖంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

**NSD**

----------------------------

**ప్రపంచ వర్షారణ్య దినోత్సవం**

ఈరోజు ప్రపంచ వర్షారణ్య దినోత్సవం జరుపుకుంటున్నారు. వర్షారణ్యాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి, వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలను ప్రోత్సహించడానికి దీనిని జరుపుకుంటారు. భూమిపై ఉష్ణోగ్రతలను స్థిరంగా ఉంచడంలో, ప్రపంచవ్యాప్తంగా వర్షపాతాన్ని సమతూకలం ఉంచడంలో వర్షారణ్యాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రపంచానికి అవసరమైన ప్రాణవాయువు ఆక్సిజన్ లో దాదాపు 20 శాతం ఈ వర్షారణ్యాల నుంచే అందుతుంది. భూమిపై ఉన్న మొత్తం మొక్కలు, జంతు జాతులలో సగానికి పైగా వర్షారణ్యాలలోనే నివసిస్తున్నాయి. లక్షలాది గిరిజన తెగలకు ఆవాసంగా ఉంటూ, జీవనాధారాన్ని అందిస్తున్నాయి.

**డెస్క్**

-----------------------------

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్ 2026 లో ఈరోజు ఉదయం వాంకోవర్‌లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 3-1 తేడాతో ఈజిప్ట్ విజయం సాధించింది. ప్రపంచ కప్ చరిత్రలో ఈజిప్ట్ కు ఇదే మొట్టమొదటి విజయం ఈ విజయంతో ఈజిప్ట్ గ్రూప్-జిలో మొదటి స్థానానికి చేరుకుంది.

అంతకుముందు, ఫ్లోరిడాలో కేప్ వెర్డే – ఉరుగ్వే మధ్య జరిగిన గ్రూప్-హెచ్ మ్యాచ్ 2-2 తో డ్రా అయింది. అలాగే నిన్న రాత్రి కాలిఫోర్నియాలో జరిగిన ఇరాన్, బెల్జియం జట్ల మధ్య జరిగిన గ్రూప్-జి మ్యాచ్ గోల్స్ ఏమి లేకుండా డ్రాగా ముగిసింది.

అంతకుముందు, అట్లాంటాలో జరిగిన గ్రూప్-హెచ్ మ్యాచ్‌లో సౌదీ అరేబియాపై స్పెయిన్ 4-0 తో ఘన విజయం సాధించి తదుపరి రౌండ్‌కు తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. స్పెయిన్ ఇప్పుడు రెండు మ్యాచ్‌ల నుండి నాలుగు పాయింట్లతో ఉండగా, సౌదీ అరేబియా ఒకే పాయింట్‌తో కొనసాగుతోంది.

**NSD**

**---------------------------**

**VP-FIH WOMENS CUP**

**FIH** హాకీ ఉమెన్స్ నేషన్స్ కప్ గెలుచుకున్న భారత మహిళల హాకీ జట్టును ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ అభినందించారు. ఈ విజయం - జట్టు కఠోర శ్రమ, అంకితభావం సమష్టి కృషికి నిదర్శనమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ ఘనత పట్ల దేశం గర్విస్తోందని, మరిన్ని విజయాలు సాధించి, దేశానికి మరెన్నో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

**---------------------------**

**BCCI SQUAD ENGLAND TOUR**

జులై 14 నుండి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ తో క్రికెట్ సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి 15 మంది సభ్యులతో కూడిన వన్డే జట్టును ప్రకటించింది.

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో, శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఈ జట్టులో విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి సీనియర్ ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చారు. వీరితో పాటు రోహిత్ శర్మ, కె.ఎల్. రాహుల్, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్ దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్‌లను బిసిసిఐ ఈ జట్టులో చేర్చింది.

మూడు మ్యాచ్‌ల ఈ వన్డే సిరీస్ జూలై 14న ఎడ్జ్ బాస్టన్‌లో ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత జూలై 16న కార్డిఫ్‌లో రెండో మ్యాచ్, జూలై 19న లార్డ్స్ మైదానంలో చివరి వన్డే మ్యాచ్ జరుగుతుంది.

**NSD**

---------------------------

**JALPAIGURI ROAD ACCIDENT**

పశ్చిమ బెంగాల్‌లోని జల్పాయిగురి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య ఆరుకు చేరింది. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. గాయపడిన మరో 25 మంది జల్పాయిగురి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

నిన్న సుమారు 32 మంది ప్రయాణికులతో వెళ్తున్న నార్త్ బెంగాల్ స్టేట్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ బస్సు, రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, జిల్లా పరిపాలనాధికారులు, స్థానిక నివాసితులు సహాయక చర్యలను ప్రారంభించారు.

రవాణా శాఖ సహాయ మంత్రి ఆనందమయ్ బర్మన్ ప్రమాద స్థలాన్ని, ఆసుపత్రిని సందర్శించారు. గాయపడిన వారికి అన్ని రకాల వైద్య సహాయం అందిస్తామని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ముఖ్యమంత్రి సువేందు అధికారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**NSD**

---------------------------

**BRICS - NSA MEETING**

India will host a two-day meeting of BRICS National Security Advisers in New Delhi beginning today. National Security Advisor Ajit Doval will chair the gathering, which brings together security chiefs from the bloc's 11 member countries. These include India, Brazil, China, Egypt, Ethiopia, Indonesia, Iran, Russia, Saudi Arabia, South Africa and UAE. The meeting will focus on the theme 'Non-traditional security challenges confronting the world today', with discussions centred on the rapidly evolving nature of national security threats and the role of new technologies in emerging security risks. Delegates will also examine cybersecurity, digital vulnerabilities and artificial intelligence-driven threats. National Security Advisers and heads of delegation will review outcomes from recently held BRICS Joint Working Groups on Counter-Terrorism and Security in the Use of Information and Communication Technologies. The gathering takes place as India holds the BRICS Chairship for the fourth time in 2026, having previously led the grouping in 2012, 2016 and 2021. India's chairmanship operates under the theme 'Building for Resilience, Innovation, Cooperation and Sustainability', reflecting Prime Minister Narendra Modi's people-centric vision articulated at the 2025 Rio Summit. The bloc's agenda has expanded considerably beyond its initial economic focus to encompass three core pillars - political and security cooperation, economic and financial partnership, and people-to-people exchanges. China has confirmed that its Foreign Minister Wang Yi will attend the meeting. Chinese Foreign Ministry said that Mr Wang will exchange views with other BRICS member states on the current international security situation and major international and regional issues.

**SHUKLA MP-I 22.06.2026**

**VP-FIH WOMENS CUP**

Vice-President C P Radhakrishnan has congratulated the Indian

Women's Hockey Team on winning the FIH Hockey Women's Nations Cup. In a social media post, the Vice-President said that this remarkable achievement is a testament to the hard work, dedication and teamwork of the team. Mr Radhakrishnan added that the nation is proud of the accomplishment and wished them continued success and many more laurels for India.

**RISHU/0659**

**SHUKLA MP-II 22.06.2026**

**BCCI SQUAD ENGLAND TOUR**

The Board of Control for Cricket in India (BCCI) has announced India's 15-member ODI squad for the upcoming England tour starting on July 14.

The squad includes return of senior players like Virat Kohli and Jasprit Bumrah under the captaincy of Shubman Gill with Shreyas Iyer as vice-captain. The BCCI has also included Rohit Sharma, KL Rahul, Ishan Kishan, Washington Sundar, Axar Patel, Nitish Kumar Reddy, Kuldeep Yadav, Jasprit Bumrah, Prasidh Krishna, Harshit Rana, Arshdeep Singh, and Gurnoor Brar.

The three-match ODI series will begin on July 14 at Edgbaston, followed by the second match on July 16 in Cardiff, and the final ODI on July 19 at the Iconic Lord's.

In another update, Prasidh Krishna has been added to India's T20I squad for the two-match series against Ireland after Varun Chakaravarthy was ruled out due to a foot injury sustained during IPL 2026.

India will first play the T20I series against Ireland on June 26 and 28 in Belfast, before moving on to a five-match T20I series against England, followed by the ODI series.

**MAYUR/NET/0726**

**SHUKLA DP-I 22.06.2026**

**JAISHANKAR-KOREA VISIT**

External Affairs Minister Dr S Jaishankar will undertake an official visit to Mongolia and South Korea beginning today. External Affairs Ministry said that Dr Jaishankar will visit Mongolia and meet Mongolian leadership and hold discussions with his counterpart B Battsetseg. The External Affairs Minister will visit South Korea on 24th and 25th of this month. During the visit, the Minister will hold discussions with Foreign Minister Cho Hyun. He

will also deliver the keynote speech at the Jeju Forum for Peace and Prosperity in Jeju on Thursday.

**RISHU/0830 HRS**

**TAPAN ::SWATI DP-I 22.06.2026**

**JALPAIGURI ROAD ACCIDENT**

In West Bengal, the death toll in a road accident at Jaldabari in Jalpaiguri district on National Highway-27 has risen to six after two more injured persons succumbed to their injuries. Two women and a child are among those killed. Twenty-five injured passengers are undergoing treatment at Jalpaiguri Medical College and Hospital. According to eyewitnesses, a North Bengal State Transport Corporation bus carrying around 32 passengers rammed into a stationary truck from behind yesterday. Police, district administration officials and local residents immediately launched rescue and relief operations.

Minister of State for Transport Anandamoy Barman visited the accident site and the hospital, assuring all possible medical assistance to the injured and ex gratia support to the families of the deceased. Tourism Minister Dr Shankar Ghosh also met the injured. Chief Minister Suvendu Adhikari and the two ministers have expressed grief over the loss of lives and wished the injured a speedy recovery.

**<><><>ASHOK CHAURASIA/KURSEONG/MAIL/1026 HRS**

**TAPAN DP-II 22.06.2026**

**FIFA WORLD CUP**

In FIFA World Cup 2026, Egypt registered their first-ever World Cup victory, 3-1, over New Zealand in Vancouver this morning. Liverpool star Mohamed Salah scored his first goal of the tournament. With this win, Egypt took over first place in Group G.

Earlier, Cape Verde held Uruguay to a 2-2 draw in their Group H match in Florida today. Iran and Belgium also played out a goalless draw in their Group G clash in California last night. Belgium were reduced to 10 men in the 66th minute after Nathan Ngoy was sent off for fouling Mehdi Taremi, but Iran failed to capitalize.

Previously, Spain booked their place in the next round with a commanding 4-nil victory over Saudi Arabia in Group H clash in Atlanta.

Spain now have four points from two matches, while Saudi Arabia remain on one point.

**<><><>NEELAM/CHIRAG/NET/1050 HRS**

President Droupadi Murmu visited Madhya Pradesh's Kuno National Park and reviewed the progress of Project Cheetah, India's flagship initiative to reintroduce the species in the wild after its extinction in the country. During the visit, the President toured the park's Cheetah Management Area and was briefed by officials on the status of the project. Kuno, the country's first cheetah reintroduction site, has been developed under Project Cheetah because of its suitable habitat, adequate prey base and relatively low human disturbance.

**UGC NET**

The National Testing Agency (NTA) will commence the UGC NET June 2026 examination from today. The national-level eligibility test will be conducted in Computer-Based Test (CBT) mode until 30th of this month, in two shifts each day. The UGC NET exam is conducted for candidates aspiring to qualify for the Junior Research Fellowship (JRF), Assistant Professor positions and admission to PhD courses.

**JD Vance**

US Vice President JD Vance has said that talks with Iran were making progress, as senior delegations met in Switzerland to address Tehran's nuclear programme and regional security issues. Speaking to reporters before the meeting, Vance said, negotiations have already yielded encouraging results. The talks are focused primarily on Iran's nuclear programme, though regional security issues, including efforts to maintain the ceasefire between Israel and Lebanon, are also expected to feature prominently.